# ఆంధ్రనాటక కళాకారులలో అపూర్వ ఉత్సాహం రేకెత్తించిన నాటక పాఠశాల:

## విజయవాడలో మూడు రోజులపాటు విజయవంతంగా జరిగిన శిక్షణా కేంద్రం

ఆంధ్ర నాటకసంఘ సమాఖ్య ఆధ్వర్యాన విజయవాడ రామమోహన లైబ్రరీ హాలులో 1956 జనవరి 28, 29, 30 తేదీలలో నాటక పాఠశాల విజయవంతంగా జరిగింది. ఎన్నడో 1934 లో ఒకసారు, 1939 లో ఒకసారు నాటక పాఠశాలలు నిర్వహించబడ్డాయని వినడమే గాని ఇటీవల జరగక పోవడంతో, ఇప్పుడు పాఠశాలను ప్రారంభించుతారని విని విశాలాంధ్ర లోని నటీనటుల, నాటక కళాభిమానుల ఉత్సాహం, జిజ్ఞాస వెల్లువిరిసింది. అటు రాయలసీమనించీ, యిటు తెలంగాణానించీ, కోస్తాజిల్లాలనించీ 125 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. 8 గురు స్త్రీలు పాఠశాలలో చేరడమే గాక, ఉన్నతి విద్యావతులు కూడా కొంతమంది విద్యార్థులుగా చేరడం గమనార్హం. జనవరి 28 తేదీ ఉదయం 9 గంటల కల్లా సభ విద్యార్థులతోను, ప్రత్యేక ఆహ్వానితులతో అధ్యాపకులతో కిటకిటలాడింది. సభా వేదికకు మీద ప్రసిద్ధ కవ్యాకులు నాటకకర్త అనంత కవి గురజాడ చిత్రపటంతో అలంకరించారు. పాఠశాల ప్రారంభమైన తర్వాత ఒకరగు శ్రీ కొడాలి ఆదిశేషయ్య విద్యార్థులకు ధ్యానులకు స్వాగతం చెప్పారు. ఆంధ్రనాటకోద్యమంతో ప్రేమించిన 'దేశభక్తి' గేయం శ్రీ వల్లంపాటి హనుమంతరావు పాడారు. హ్యాధ్యానాలను శ్రీ 'పద్మశ్రీ', 'నటకావతంస' 'నటశేఖర' శ్రీ భైరవం నరసింహారావుగారు లేచి అధ్యక్షోపన్యాసం చేశారు. అనేకమంది నాటక కళాభిమానులు చాలా కాలంగా కలలు గంటున్న నాటక పాఠశాల నేడు కార్యరూపం దాల్చిందనీ, యిందుకు పూనుకున్న సమాఖ్యవారినీ, కార్యకర్తలనూ అభినందించారు.

తర్వాత ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి గౌ. శ్రీ కందా భీమశంకరం ప్రారంభోపన్యాసం చేస్తూ చంద్రం సెలకోల్పిన నాటక, నాట్యకళాకుడమీ ఇలాంటి పాఠశాలలను నిర్వహిస్తుందని ఆశిస్తున్నామన్నారు. నాటక పాఠశాల జయప్రదం కావాలని కోరుతూ ఆంధ్రగవర్నరు శ్రీ సి.యం.త్రివేది, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు, శ్రీమతి రుక్మిణీఅరుండేలు, శ్రీ వి. నాగయ్య, బందా కనకలింగేశ్వరరావు, శ్రీ కొటంరాజు రామారావు, శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు ప్రభృతులు పంపిన సందేశాలను శ్రీ ప్రఖ్యాత శ్రీరామమూర్తి చదవడంతో విద్యార్థులలో, అధ్యాపకులలో మరింత శ్రద్ధాసక్తి రేకెత్తింది.

### గ్రంథప్రదర్శనం

ఆ తర్వాత ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మల్లికార్జున చంద్రశేఖరరావుగారు గ్రంథప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ నాటకాలపై ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞలను తొలగించుకోడానికి కళాకారులు యత్నించాలనీ, రచయితలు మన జాతీయ సంప్రదాయాని కనుగుణ్యమయిన రచనలు సాగించాలని ఉద్బోధించారు. గ్రంథప్రదర్శనంలో సుమారు 800 గ్రంథాలు, ప్రదర్శించారు. విద్యార్థులందరూ ఎంతో కుతూహలంతో గ్రంథప్రదర్శనం వీక్షించడమే గాక విరామ సమయంలో చాలామంది అక్కడ కూర్చుని గ్రంథాలు చదువుకుని తమ కళా పిపాసను తీర్చుకో యత్నించారు.

మధ్యాహ్నం ఆంధ్ర నాటక సంఘ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డా॥ గంటాపాటి రాజారావుగారు "నాటక సమాజాలు: నాటి నిర్వహణ" అనే విషయం మీద పాఠం నిర్వహించారు. సమాజాలను నిర్మించవలసిన విధానం, నేడు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకోవటానికి మార్గాలు విశదీకరించారు. తర్వాత శ్రీ కుమార్ ఆహార్యం (మేకప్) గురించి పాఠం నిర్వహిస్తూ సిద్ధాంతం చెప్పడమే గాకుండా మేకప్ చేసి, చూపిస్తూ విద్యార్థులకు ఎంతో ఉపయోగకర మయిన విషయాలు బోధించారు.

### విశ్వవిద్యాలయంలో

29 వ తేదీ ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ రామశర్మ వేణుగోపాలస్వామి సంప్రదాయం గురించి పాఠం నిర్వహించారు. అందులో కళాకారులలోని సంప్రదాయాలను, ఆంధ్ర కళావిద్యాలయంలో తాము అవలంబిస్తున్న విధానాలను స్పష్టీకరించి నాటక సమాజాలు అవలంబించవలసిన విధానాలను సూచించారు. విద్యార్థులు కళాతృష్ణతో అడిగిన అనేక ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పారు.

### ప్రాచీన నాటకాల పరిచయం

మధ్యాహ్నం శ్రీ జన్మలమడక మాధవరాయశర్మ "ప్రాచీన నాటకాల పరిచయం" అనే విషయం ఎన్నుకుని భరత నాట్య శాస్త్రాన్ని తరిచీ తాను నిర్వహించారు. అందులో కళాకారులలోని సంప్రదాయాలను, ఆంధ్ర కళావిద్యాలయంలో తాము అవలంబిస్తున్న విధానాలను స్పష్టీకరించి నాటక సమాజాలు అవలంబించవలసిన విధానాలను సూచించారు. విద్యార్థులు కళాతృష్ణతో అడిగిన అనేక ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పారు.

### ప్రాచీన నాటకాల పరిచయం

మధ్యాహ్నం శ్రీ జన్మలమడక మాధవరాయశర్మ "ప్రాచీన నాటకాల పరిచయం" అనే విషయం ఎన్నుకుని భరత నాట్య శాస్త్రాన్ని తరిచీ తాను నిర్వహించారు. అందులో కళాకారులలోని సంప్రదాయాలను, ఆంధ్ర కళావిద్యాలయంలో తాము అవలంబిస్తున్న విధానాలను స్పష్టీకరించి నాటక సమాజాలు అవలంబించవలసిన విధానాలను సూచించారు. విద్యార్థులు కళాతృష్ణతో అడిగిన అనేక ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పారు.

### [మా విలేఖరి]

అనుభవాలను పంచుకుంటూ పాఠశాలవల్ల తమకెంతో మేలు కలిగిందనీ, స్థిరాన్ని పెంచిందనీ, ప్రతి జిల్లాలోనూ ఇటువంటి పాఠశాలలు నిర్వహిస్తే ఇంకా ఎక్కువమందికి లాభదాయకంగా వుంటుందనీ, సమాధానపడిన విద్యార్థులు ఈ మూడురోజులూ పాఠశాల నిర్వహించిన తీరు తమకెంతో నచ్చిందనీ తమ కళాపరిజ్ఞానాన్ని ఇంకా ఇంకా అభివృద్ధి చేసుకోవాలనే పట్టుదలతో ఆనందంతో విద్యార్థులు సెలవు తీసుకున్నారు.



నాటక కళా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు.

గురించి దశవిధ రూపకాలను గురించి అనర్గళంగా ఉపన్యసించారు. ఆరవ రోజు శ్రీ భాగవతుల కుటుంబశాస్త్రి గారు "నటన; ప్రాచీన దృక్పథం" అనే విషయంమీద పాఠం నిర్వహిస్తూ నటుల్వికాభినయాలను సుబోధకమైన శైలిలో బోధించారు.

30 వ తేదీ ఉదయం శ్రీ కొప్పరపు సుబ్బారావు, శ్రీనివాస చక్రవర్తి గారలు "నటన - ఆధునిక దృక్పథం" అనే విషయంపై పాఠం నిర్వహిస్తూ నటులు నిత్యమూ ఆకర్షణంగా పట్టి రమ్మ భావనాశక్తిని, ఏకాగ్రతను, పరిశీలనాశక్తిని పెంపొందించుకోడానికి మార్గాలను సూచించారు. దానితో విద్యార్థులలో నూత్న తృష్ణ సంకలం ఇనుమడించాయి. మధ్యాహ్నం ఆచార్య ఆత్రేయ "నాటక రచన" మీద పాఠం ఎత్తుకుని నాటక రచనకు పూనుకొనే రచయితలు తొక్కవలసిన మార్గాలను విశదీకరించారు.

### సమయస్ఫూర్తికి పరీక్ష

అనంతరం 'ప్రిన్స్' (సమస్య) కార్యక్రమం జరిగింది. శ్రీ ఆత్రేయ, స్థానం, కొప్పరపు సుబ్బారావు గారలు కలిసి ఇతివృత్తాన్ని ఇచ్చారు. ఉదయం 6 గంటలకు ఊరేగింపుగా ముగ్గురు 6 గంటలకు పెద్దలయ్యే వేరవుతుంది, అప్పుడే కాగితాగారంలో అడుగు పెట్టిన మూడో వేరవుతుంది ఆ ముగ్గురి చిత్రపృష్ఠులను ప్రదర్శించాలి. శ్రీ రాజారావు, కె. వెంకటేశ్వరరావు, ఆదిశేషయ్య పరుసగా పైమాటు చిత్రాలను చక్కగా నిర్వహించి స్థానం వారి మెప్పులను పొందారు. ఆ తర్వాత పాఠశాలకు ప్రత్యేక కాహ్వానం పై అరుగుంచిన శ్రీ జేసు మాధవరావు "సాంబడి అండ్ డెలీలా" జమ్మలమడక మాధవరాయశర్మ మొదలగు వారిని అనుకరించి చూపి ప్రేక్షకులను తెప్పరపులను చేశారు. ఆ తర్వాత పాఠశాలకు అభినందిన విద్యార్థులు సుమారు 20 మంది ప్రదర్శనా లిచ్చారు. అందులో తెనాలి క్రాంతి భజనమండలి "శేష్ట నాటకమండలి" అనే పేరున్న ప్రముఖ సంప్రదాయ నాటకాల సమూహాలలోని కళాకారులు ప్రదర్శించిన శ్రేష్ఠులు మన్నలను పొందారు. ఒక రోజు మధ్యాహ్నం పిల్లలు సమయంలో శ్రీ భైరవం వారు ఇచ్చిన ప్రదర్శనలను చూపుకూ వాటిని అలవర్చుకోడాని ఎంతసాధన చేయాలో వివరించారు. స్థానం నరసింహారావు గారు ముగింపు ఉపన్యాసం ఇస్తూ విద్యార్థుల సమస్యలలో అభ్యాసం చేయాలని అన్నారు. నాటకరచనకు పత్రికలవడం కూడా చాలా అవసరమనీ చెప్పారు. ఈ మూడు రోజుల పాఠాలన్నీ మరుగుకు మరుగులో వెలువరించాలని కోరారు. సూర్యుడు వారం జిల్లా ప్రతినిధులు ధన్యవాదాలు చేశారు. దానికి వందనం చేశారు.

మొదటిరోజున శ్రీ స్థానం నరసింహారావుగారికి పాఠశాల నిర్వాహకులు సన్మానం చేశారు.

తక్షణం విశాలాంధ్రను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, బుర్రకథలు, నాటకాలు మొదలైన వాటిపై నిర్బంధాలుంచే చిట్టును ఆంధ్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ నాటక పాఠశాల విద్యార్థులు తీర్మానించారు.

జనవరి 30 న మృతవీరులను సంస్మరించుతూ కొంతసేపు మౌనం వహించారు.

ఈ మూడురోజుల పాఠాలు ఫలితంగా తమకు వెలుగు కనిపించిందనీ తమ కళాపరిజ్ఞానాన్ని ఇంకా ఇంకా అభివృద్ధి చేసుకోవాలనే పట్టుదలతో ఆనందంతో విద్యార్థులు సెలవు తీసుకున్నారు.

పరిశోధనలు: కాంతి 2

# కిరణాలు తరంగాలా? బాణాలా?

ఇజాక్ న్యూటన్ సూర్యకాంతిలోని వేరువేరు రంగుల కిరణాలతో అనేక పరిశోధనలు చేశాడు. ఆయన ఒకగాజుపలక మీదలెన్సు (కటకం)ను పెట్టి దానిమీద కాంతిని ప్రసరింపాడు. లెన్సు మైభాగం అంతటా కాంతిసమంగానే పడినా, అది దిగువనున్న గాజు పలకనుంచి ప్రతిబింబితమైనప్పుడు చిత్రమైన మార్పుతులలో నుయింది. ఆ కాంతి వలయాలుగా ఏర్పడింది. ఈ ప్రయోగమే రంగు కిరణాలతో చేస్తే రంగుకాంతి వలయాల మధ్య స్పష్టమైన నల్లని (కాంతిలేని) వలయాలు కనిపించాయి. ఈవలయాల నిడివిసమంగా ఉండదు. లెన్సుగాజు పలకను అంటినంతోట నల్లని వలయం ఉంటుంది. దానిచుట్టూ కాంతి వలయమూ, దానిచుట్టూ తిరిగి కాంతిలేని వలయమూ దానికింకా అవతల మళ్ళీ కాంతి వలయమూ - ఈ విధంగా ఉంటుంది. కాంతివలయం నిడివి దూరం వెళ్ళినకొద్దీ తగ్గుతుంది.

ఒక్కొక్క రంగుగల కాంతికీ ఈ వలయాల నిడివి మారుతూంటుంది. ఈ వలయాలను "న్యూటన్ రింగు" లంటారు. వీటిసహాయంతో న్యూటన్ వేరువేరు రంగులుగల కిరణాల తాలూకు "తరంగాల" నిడివిని కొలిచాడు. కాంతి తరంగాలు చాలా సూక్ష్మమైనవి. అందుచేత వాటి నిడివిని మిల్లీ మైక్రోన్లలో గుణిస్తారు. ఒక మిల్లీమైక్రోన్ అంటే ఒక సెంటీమీటర్‌లో కోటవంతు (అంగుళానికి రెండున్నర సెంటీమీటర్లు)

ప్రిజం సహాయంతో విడగొట్టిన రంగుల వరుసను "స్పెక్ట్రం" అంటారు. అందులో ఒక చివర ఎర్రకిరణాలుంటాయి. రెండోచివర ఊదారంగు కిరణాలుంటాయి ఎర్రకాంతి తరంగాల నిడివి 700 మిల్లీమైక్రోన్లు.ఊదారంగు కాంతి తరంగాల నిడివి 400 మిల్లీ మైక్రోన్లు. మన కంటికి కనిపించే కాంతి తరంగా లన్నిటిలోకి ఎర్ర కాంతి తరంగాలు పెద్దవి. ఊదారంగు కాంతి తరంగాలు చిన్నవి. మిగిలిన కనిపించే తరంగాలన్నిటి నిడివీ ఈ రెంటికీ మధ్యగా ఉంటుంది.

1675లో రోమర్ అనే ఆయన కాంతియొక్క వేగాన్ని మొట్టమొదటి సారిగా కనిపెట్టాడు. అది ఒక సెకండుకు సుమారు 1,86,000 మైళ్లు. సూర్యుడు భూమికి 9 కోట్ల చిల్లర మైళ్ళ దూరాన ఉన్నాడు. సూర్యకాంతి భూమిని చేరటానికి సుమారు 8 నిమిషాల కాలం పడుతుంది.

కాంతి యొక్క వేగం గురించి ముఖ్యంగా తెలుసుకో దగినదేమంటే, గాలి కూడా లేని శూన్యాకాశంలో అన్నిరంగుల కిరణాలూ ఒకేవేగంతో ప్రసరిస్తాయి. కాని నీరూ, గాజూ మొదలైన పదార్థాలలో ప్రవేశించినప్పుడు వేరువేరు రంగుల కిరణాల మధ్య వ్యత్యాసం ఏర్పడుతుంది. అందుచేతనే ప్రిజం ఈ కిరణాలను వేరుచేయ గలుగుతుంది. ఆకాశంలోని మబ్బులతాలూకు నీటికణాలు కూడా ఇదే విధంగా సూర్యకాంతిలోని రంగు కిరణాలను వేరుచేయగా ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది. మనం నోట్లో నీరు పోసుకుని తుంపరలు వచ్చేలాగు సూర్యుడి కెదురుగా ఊదినప్పుడు కూడా ఇంద్రధనుస్సు కనిపిస్తుంది.

ఇప్పుడు మనకు కాంతి యొక్క వేగం తెలుసు. వేరువేరు రంగుల కిరణాల తాలూకు తరంగాలు ఎంతెంత నిడివిగలవో తెలుసు. కాంతియొక్క వేగాన్ని తరంగాల నిడివితో విభజించినట్టయితే "కంపనం" తెలుస్తుంది - అంటే ఒక్క సెకండు కాలంలో ఒకరంగు కాంతి యొక్క తరంగాలు ఎంతి సంఖ్యలో ఉత్పత్తి అవుతాయో తెలుస్తుంది; ఎక్కువ నిడివిగల తరంగాలు తక్కువ తయారవుతాయి. తక్కువ నిడివిగలవి ఎక్కువ తయారవుతాయి.

కాంతివెంట శక్తి ఉన్నదనగతి అనాదిగా మనుష్యులకు తెలిసినదే. పగలు సూర్యుడు ప్రకాశించేటప్పుడు వాతావరణం వేడిగా వుంటుంది. రాత్రివేళ చల్లబడుతుంది. లెన్సు సహాయంతో సూర్యకిరణాలు కేంద్రీకరించి నట్టయితే అది కాగితాలు మొదలైనవాటిని కాల్చెయ్యగలదని చాలామంది పిల్లలకు తెలుసు. సూర్యకిరణాల శక్తిని వినియోగించుకుని చెట్లు అనేక రసాయనిక సంయోగాలు సాధిస్తున్నాయి. థర్మామీటర్‌ను నీడనుంచి ఎండలోకి తెస్తే, అందులోని పాదరసం పైకెక్కుతుంది.

కంటికి కనిపించని కాంతికూడా ఉన్నదని మొట్టమొదటగా (1800 సంవత్సరంలో) రుజువుచేసినవాడు సర్ విలియం హెర్షెల్. సూర్యకిరణాల తాలూకు "స్పెక్ట్రం"లో ఒకచివర ఎర్రకాంతి, రెండవచివర ఊదాకాంతి ఉంటుందని మనకు తెలుసు. ఎరుపుకు దిగువను, ఊదాకు ఎగువను అంధకారమే. హెర్షెల్ ఏం చేశాడంటే, ఎరుపుకు దిగువను అంధకారంలో ఒక థర్మామీటర్ పెట్టాడు—పాదరసం జోరుగా ఎక్కసాగింది! అంటే సూర్యకాంతి ఎరుపుతో ఆగిపోలేదు. దానికి దిగువను అదృశ్య కిరణా లున్నాయి!

### విచిత్రవ్యక్తి హెర్షల్

హెర్షెల్ చాలా విచిత్రమైన వ్యక్తి. ఈయన జర్మనీలో పుట్టాడు. తండ్రిలాగే సైన్యంలోచేరి వాద్యబృందంలో ఓబో అనే వాద్యం వాయించేవాడు. రెండేళ్ళు సైన్యంలో ఉండి చెప్పకుండా బ్రిటనుకు పారిపోయి, అక్కడ జంత్రవాద్యకారుడుగా పొట్టపోసుకుంటూ, విజ్ఞానసాధన చెయ్యసాగాడు. ఆయనకు ఖగోళ శాస్త్రంమీద అభిరుచి కలిగింది. డబ్బు పెట్టి టెలిస్కోప్ కొనలేక స్వంతాన తయారుచేయ నారంభించాడు. కాలక్రమాన ఈయన ప్రపంచంలో ఎక్కడాలేనంత మంచి టెలిస్కోపులు చేశాడు. 1781 మార్చి 13 న ఈయన ఆకాశంలో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టి ఆఖండఖ్యాతి గడించి సర్ బిరుదు సంపాదించుకున్నాడు...

ఎరుపుకు దిగువమన్నట్టే ఊదాకు ఎగువనుకూడా అదృశ్యకాంతి తరంగాలున్నాయని శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. కంటికి కనబడే కాంతితరంగాలు నిలబడే అన్ని పరీక్షలకూ ఈ అదృశ్యతరంగాలు నిలబడతాయి. అందుచేత, వాటిని కాంతితరంగాలు కావనటానికి వీలులేదు.

అయితే కాంతిని గురించి శాస్త్రజ్ఞులకు ఒక వీడని ధర్మసందేహం పట్టుకున్నది. ఇంతకూ కాంతితరంగాలేనా? తరంగాలేఅయితే శూన్యంలో ఎలా ప్రయాణం చేస్తున్నాయి? అని ప్రయాణించటానికి ఏదైనా ఆధారం కావాలి! సూర్యుడికీ, మనకూ మధ్య శూన్యాకాశం తప్ప ఇంకేమీలేదు.

శక్తిని దూరానికి పంపాలంటే దానిని ఒక వస్తువువెంట పంపటం పద్ధతి. ఆకాశాన ఎగిరే పక్షిని బాణంతోకాని, తుపాకిగుండుతోగాని కొట్టవచ్చు. బాణమూ, తుపాకిగుండూ శక్తిని వెంటబెట్టుకు పోతాయి. అలాకాక అలలద్వారా కూడా శక్తిని పంపవచ్చు. నీటిమధ్య గాయిపేస్తే రాయి తాలూకు శక్తి అలల (తరంగాల) రూపంలో నీరు స్నంతమేర వ్యాపిస్తుంది. శబ్దతరంగాలలో తరంగాల రూపాన ప్రసరిస్తుంది. గాలి తరంగాలకు అవాంతరం కల్పిస్తే చప్పుడు వినిపించదు. అవతలి గదిలో చప్పుడు జాస్తిగాఉంటే మన గదిలోనుపులు మూసేసు కుంటాం. సూర్యుడి తాలూకు శక్తి మనకు బాణంలాగా చేరుతున్నదా? తరంగంలాగా చేరుతున్నదా?

బాణంలాగే చేరుతున్న దనుకునే టందుకే ఎక్కువ ఆధారం ఉంది. ఎందుకంటే, శూన్యంలో తరంగాలు పుట్టజాలవు. మన పూర్వీకులు కిరణాలను బాణాలుగానే పరిగణించారను కునేటందుకు ఆధారంవుంది. "శరం" అనే సంస్కృతం మాట బాణానికీ, కిరణానికీ కూడా వర్తిస్తుంది. "లూచ్" అనే రష్యన్ మాటకు కూడా ఆ రెండర్థాలున్నాయి.

సర్. ఇజాక్ న్యూటన్ కాంతిని బాణాలలాటివిగానే భావన చేశాడు. అయితే దురదృష్టవశాత్తు ఈ భావనకు వ్యతిరేకమైన సాక్ష్యం న్యూటన్ ప్రయోగాలలోనే గోచరించింది. కాంతికిరణాలు అలలలాంటివిగాక బాణాలలాంటివే అయితే న్యూటన్ చేసిన ప్రయోగంలో కాంతివలయాల మధ్య చీకటివలయా లెందుకుండాలి? మనం నిశ్చలంగా ఉండే నీటిలో ఒకచోట రాయివేస్తే, అది పడినచోట ప్రారంభమై అలలు అన్నివేపులా వ్యాపిస్తాయి. అలలుగా ఏర్పడిన నీటిలో ఉచ్చనీచాలు (ఎత్తులూ, పల్లాలూ) ఉంటాయి. మాటవరసకి మనం నీటిలో రెండుచోట్ల రెండు రాళ్ళు వేశామనుకోండి. అప్పుడు రెండుచోట్లనుండి అలలు విస్తరించుతాయి. ఈ అలలు ఒకదాని కొకటి తగిలినచోట మనం ఒక విచిత్రం గమనించుతాం. ఒకచోట నుంచి బయలుదేరిన అలలతాలూకు ఉచ్చదశా రెండవచోట బయలుదేరిన అలల నీచాలు కలిసిన మేరలలో నీరు కంపనం చెందదు- ఏ అలా లేనట్టే ఉంటుంది. అయినా అలలప్రసారం సాగిపోతూనే వుంటుంది. "న్యూటన్ రింగు"లలో నల్లని వలయాలు కంపనంలేని మేరలు తప్ప మరొకటి కావటానికి వీలులేదు. అంటే కాంతిప్రసారం తరంగాల ద్వారానే సాగుతున్నదన్నమాట!

ఇంతకూ కాంతి బాణాలలాగా ప్రసార మవుతున్నదనిగాని తరంగాలుగా ప్రసార మవుతున్నదనిగాని ఖచ్చితంగా నిరూపించటానికి లేకపోయింది. తరంగాలకు వాహనం వుండాలి గనకనూ, శూన్యాకాశంలో కాంతి ప్రసారమవుతున్నది గనకనూ న్యూటన్ కాంతి కిరణాలు బాణాలలాటివని నమ్మాడు. న్యూటన్ రింగులు తరంగాలతోనే గాని సాధ్యంకావు గనక ఇతరులు, కాంతితరంగాల రూపంలోనే ప్రసార మవుతున్నదని నమ్మారు.

20 వ శతాబ్దం ఆరంభంలో "తరంగాల" సిద్ధాంతమేఅమలులోకివచ్చింది ఈథర్ అనే పదార్థం సృష్టిలో సర్వవ్యాప్తంగా ఉన్నదనీ, కాంతితరంగాలు ఈథర్ ద్వారా ప్రసార మవుతాయనీ సిద్ధాంతీకరించారు. ఈథర్ సృష్టిలో సర్వవ్యాప్తమై ఉంటే భూమి మొదలైన గ్రహాలవేగం ఎంత కాలానికీ తగ్గదేమని న్యూటన్ అడివరకే అడిగాడు. ఈథర్‌కు పదార్థం తాలూకు లక్షణాలూ, శూన్యం తాలూకు లక్షణాలూ కూడా ఉన్నాయన్నారు. కొందరు శాస్త్రవేత్తలు. చివరకు ఈథర్ బ్రహ్మపదార్థంలాగా అవాఙ్మానసగోచరంగా తయారయింది! శాస్త్రజ్ఞులు కూడా అశాస్త్రీయంగా ఆలోచించగలరనటానికి ఈథర్ సిద్ధాంతం మంచి ఉదాహరణ.

అయితే తలపని తలంపుగా కొత్త పరిశోధనలు "తరంగాల" సిద్ధాంతాన్నే రుజువుచేస్తున్నట్టు నిరూపించాయి. ఈకొత్త పరిశోధనలేమంటే విద్యుదయ స్కాంత తరంగాలకు సంబంధించినవి. (వీటిని గురించి అడివరకే మనం తెలుసుకుని ఉన్నాం) ఈ విద్యుదయ స్కాంత (ఎలెక్ట్రో మాగ్నెటిక్) తరంగాలు కాంతివేగంతోనే (సెకండుకు 186 వేల మైళ్ళ చొప్పున) ప్రసార మవుతాయి. సిద్ధాంతరీత్యా ఈ తరంగాలను ప్రతిపాదించినవాడు జేమ్స్‌క్లార్క్ మాక్స్‌వెల్. వీటిని ప్రయోగంద్వారా రుజువుచేసినవాడు ప్రొఫెసర్ హైన్రిక్ హెర్‌ట్జ్.

పి. ఎన్, లెబెడ్యెవ్ మొదలైన అనేకమంది పరిశోధకులు ఈ విద్యుదయ స్కాంత తరంగాలతో అనేక ప్రయోగాలుచేసి కాంతి కిరణాలకుగల గుణాలన్నీ విద్యుదయ స్కాంత తరంగాల కున్నట్టు ఖచ్చితంగా రుజువుచేశారు. అంటే కాంతి కూడా విద్యుదయా స్కాంత ప్రసారమే నన్నమాట!

ఇది రుజువు కాగానే శాస్త్రజ్ఞులకు ఈథర్ లేదన ఒకటి కదిలింది. ఎంతకంటే విద్యుత్ప్రవాహ మంటూ ఉన్నచోటనల్లా దానిచుట్టూ — పదార్థం ఉన్నా లేకపోయినా—విద్యుత్క్షేత్రం ఉంటుంది. అందులో సంచలనం కలిగితే చాలు. విద్యుదయస్కాంత తరంగాలు కూడా బయలుదేరుతాయి.

అయితే ఈ విద్యుదయస్కాంత తరంగాల సిద్ధాంతంతో, "కాంతి అంటే ఏమిటి" అన్న ప్రశ్నకు సమాధానం మరింత ఆసక్తికరమయింది

(మిగతా 6 వ పేజీలో)

# రిపబ్లిక్ దినోత్సవాన భారత ప్రజలకు చైనా జేజేలు

## 'పెకింగ్ డెయిలీ' సంపాదకీయం

పెకింగ్, జనవరి 26

భారత మహాప్రజలు తమదేశం యొక్క స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. యుగయుగాల దాస్యపీడకుండి తమంతటతామే విముక్తి చేసుకున్న చైనాప్రజలు భారతప్రజల నీకంతో శాశ్వతమైన గాఢమైన స్నేహాన్ని పంచుకుంటున్నారు. తమ జాతీయ స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న వార్షికోత్సవ సందర్భంలో భారతప్రజలయొక్క ఆనందోత్సాహాలకు మేముకూడా పంచుకుంటున్నాము. ఈసందర్భంలో మావొక్క హృదయ పూర్వక అభివందనాలను అందజేస్తున్నాము.

భారత రిపబ్లిక్కు ఉద్భవించడం ఆసియాఖండంయొక్క ఆధునిక అభివృద్ధిలో శక్తివంతమైన, ప్రధానమైన ఘటన. చాల శతాబ్దాలపాటు భారతదేశం వలసదేశస్థితిలో వుండింది. భారతదేశం జాతీయ సార్వభౌమాధికారాన్ని స్వతంత్రాన్ని సాధించడంలో పశ్చిమరాజ్యాల వలస విధానానికి గోరీ లు దర్గరపడ్డాయన్న నియమం రుజువయ్యింది. వలసదోపిడీకి గురియగుతున్న ఇతరదేశాల ప్రజలు తమ జాతీయ స్వతంత్ర పోరాటాన్ని విస్తృతపరుచుకోడానికి ఇది ఎంతో పురోహదమిచ్చింది. స్వతంత్రంగా అభివృద్ధి పొందడానికి భారత ప్రజానీకానికి విశాలమైన మార్గమేర్పడింది. స్వతంత్రమైన దేశాన్ని నిర్మించుకోడానికి భారత ప్రజలు సాగించుతున్న కృషిలో ఇప్పటికే విజయం సాధించారు. ప్రపంచ ప్రజలు శాంతికోసం చేసే కృషిలో భారతదేశం నేడుగురోజూ ముఖ్యమైన భాగస్వాములుగా తయారవుతోంది.

స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న తరువాతి ఆరు సంవత్సరాలలోను భారతదేశం తన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో స్వయంగా కృషిచేసి ఫలితాలను సాధించింది. రెండవ పంచవర్ష ప్రణాళికకు ప్రారంభించబోయే స్థితిలో నేడు భారతదేశం వున్నది. పారిశ్రామికాభివృద్ధికి పెంపుదలను త్వరితం చేయడం ఈ ప్రణాళికయొక్క ముఖ్య ఆశయాలలో ఒకటి. తమ దేశంయొక్క జాతీయపరిశ్రమలను నిర్మించడము యొక్క ప్రాధాన్యతను భారత ప్రభుత్వమూ, ప్రజలూ నొక్కివక్కాణించిచెపుతున్నారు. ఇదిచాలా సరియైనది. జాతీయ పరిశ్రమ అభివృద్ధి భారతప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి వీలైన గ్యారంటీగా పనిచేస్తుంది. అంతేగాక అది జాతీయ స్వాతంత్ర్యాన్ని సంఘటితపరచుకోడానికి ముఖ్య ప్రాతిపదికగా వుంటుంది. భారత ప్రభుత్వమూ, ప్రజలూ ఆర్థికపునర్నిర్మాణంలో గత సంవత్సరాలలో సాధించిన విజయాలు ఒక విషయాన్ని రుజువు చేస్తున్నాయి. అదేమంటే మన దేశంయొక్క భవిష్యత్తు రూపురేఖలునిర్మించుకునే విషయాన్ని తమ చేతుల్లోకి తీసుకోడానికి వారు కృతనిశ్చయులై యున్నారు.

శాంతిని సంఘటిత పరచడానికీ, అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికీ భారత ప్రభుత్వమూ, ప్రజలు చాలా సహాయంచేశారు. అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడంలోను, వివిధ దేశాలమధ్య స్నేహసంబంధాలను ఏర్పాటు చేయడంలోనూ భారతదేశం గోజురోజూ ఎక్కువగా ప్రముఖపాత్ర వహించుతోంది. కొరియాయుద్ధాన్ని ముగించడంలోనూ, ఇండోచైనాలో శాంతినెలకొల్పడంలోనూ, ఆసియా ఆఫ్రికా మహాసభను ఆహ్వానించి జరుపడంలోనూ, చైనా, మరి 27 ఆసియా ఆఫ్రికాదేశాలతో కలిసి బాండుంగ్ వాతావరణం సృష్టించడంలోనూ, వివిధదేశాలమధ్య స్నేహసహకారాలను బలపరచడంలోనూ భారతదేశం సమర్థ వీలులేని సహాయాన్ని చేసింది.

ఫార్మోజాసమస్యపై భారతదేశం న్యాయమైన దృక్పథం తీసుకుంటోంది. ఫార్మోజా చైనాభూభాగంలోని అంతర్భాగమని ప్రకటించింది. భారత, చైనా ప్రధానులతో ప్రకటించబడిన శాంతిసూత్రాలు పంచశీలసూత్రాలు, వివిధ సాంఘిక వ్యవస్థలు కలిగిన దేశాలు శాంతియుత సహజీవనం సాగించడానికి మార్గం సుగమం చేశాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతి తగ్గించడానికి ఈ పంచశీలసూత్రాలే శాంతికాముక దేశాలన్నీ సమష్టిగా అనుసరిస్తున్నాయి. వీటి ప్రభావం రోజురోజుకూ విస్తృతమవుతున్నది. చైనా, భారత ప్రధానుల పర్యటనలు రెండుదేశాల ప్రజల మధ్య గాఢమైత్రిని పెంపొందించాయి. అంతేగాక దూరప్రాచ్యంలో శాంతిని సంఘటితపరచడానికి ఎంతో సహాయం చేశాయి. భారత, సోవియట్ నాయకులు ఒకరుదేశంలో మరొకరు పర్యటన చేయడంతో ప్రపంచ శాంతి మరింత బలపడింది. శాంతి వైశాల్యం ఇంకా విస్తృతపడింది. ఆసియాలోనూ, ప్రపంచంలోనూ శాంతిని నెలకొల్పడానికి భారత ప్రభుత్వమూ, ప్రజలూ చేసే కృషిని అన్నిదేశాల ప్రజలు అభినందించుతున్నారు. ఈమధ్య సంవత్సరాలలో భారతదేశ అంతర్జాతీయ ప్రతిష్ఠ త్వరితంగా పెరిగింది. ప్రపంచ అగ్రరాజ్యాలలో ఒకటిగా భారతదేశం తయారయింది. ఇది యాదృచ్ఛికం కాదు.

ప్రపంచ శాంతికి కృషిచేయడం ద్వారానూ, సమానత్వం పరస్పర ప్రయోజనం ప్రాతిపదికపై వ్యాపారాన్ని అభివృద్ధిపరచుకోవడంద్వారానూ, వివిధ దేశాలమధ్య స్నేహపూర్వక సహకారాన్ని బలపరచడం ద్వారానూ, తన ఆర్థిక పున

# చిన్నారిలోకం

కథ

## "లిల్లీ"

కమ్మెట్టి వెంకటేశ్వరరావు

సాయంత్రం నాలుగన్నరైంది. గణ గణ మని బడిగంట కొట్టారు. పంజరంలోంచి బయట పడ్డ చిలుకల్లా పిల్లలతా పరుగెత్తున్నారు.

ప్లాట్‌ఫారం క్లాసు రూము లోనుంచి చెన్నులుకూడ లోటి పిల్లల్లాగానే గెంతుకుంటూ ఇంటికి బయలు దేరాడు.

చెన్నుల్ని ఆ ప్రక్కనే మూడు మైళ్ళదూరంలోవున్న ఒకకుగ్రామం. రోజూ పొద్దున్నే వచ్చి సాయంకాల మవగానే ఇంటికి పోతుంటాడు. మధ్యాహ్నం ఇంటికి పోయి వచ్చే టంత టైం వుండనందువల్ల పొద్దున్నే వచ్చేటప్పుడే మధ్యాహ్నం అన్నం కూడ తెచ్చుకుంటుండేవాడు. వాళ్ళ వూరికి పోవడానికి మంచి రోడు లేక పోయినా, ఒక మోస్తరైన కాలిబాట వుంది. అదికూడా పొలాలగట్ల మీదే వుంది.

తువ్వటి పొలాలమధ్య పోతున్నప్పుడు ఉల్లాసంగా కూలిజనం పాడే పల్లెపాటలూ, కంకులపై వ్రాలి గింజలు తినేపక్షుల్ని భయపెట్టడానికి మ్రోగించే డబ్బాలశబ్దాలూ, వింటుంటే మానుమైళ్ళు సునాయాసంగా గడచిపోతుండేవి, చెన్నులుకు.

చెన్నులు మామూలుగా ఈ రోజు కూడా పుస్తకాలు తీసుకొని బయలు దేరాడు. రోజుటిమాదిరే పచ్చటి పొలాల మధ్యలోంచి పోతున్నాడు. సాయంత్రం అవడంవల్ల చల్లటిగాలి విస్తోంది. చెన్నులు హృదయంలోఆనందం చిందులుత్రొక్కింది. కనుచూపు మేరలో ఎక్కడో కూలిజనం పనిచేస్తున్నారు. వారి పల్లెపాటలు అస్పష్టంగా వినిపిస్తున్నై. "ఎవరు వింటారులే!" అన్న ఉద్దేశ్యంతో చెన్నులు పెద్దగా పాడుకుంటూ పోతున్నాడు.

ఎక్కణ్ణుంచో ఒక చిన్న కుక్కపిల్ల పైరులోంచి దూసుకుంటూ వచ్చి చెన్నులు వెనకాలే నడుస్తోంది. కొంత దూరం పోయిన తరువాత చెన్నులు పాట ఆపాడు. ఆ నిశ్శబ్దంలో అతనికి మెల్లగా చప్పుడు చేసుకుంటూ వెనక వస్తున్న కుక్కపిల్లను చూశాడు.

అది ఎక్కణ్ణుంచి వచ్చిందో, ఎంతసేపటినుంచి తనను వెంబడిస్తుందో చెన్నులుకు స్ఫురించలేదు.

వెనక్కి తిరిగి తనవైపు చూస్తున్న చెన్నులువైపు, తోకాడిస్తూ అమాయకంగా చూచింది ఆ కుక్కపిల్ల.

దాన్ని చూస్తుంటే చెన్నులుకు ఒక విధమైన ప్రేమ కలిగింది. "ఎవరిదో! మన కెందుకులే!" అన్న ఉద్దేశంతో నడచిపోతున్నాడు. వెనకాలే అదికూడా నడుస్తోంది.

కొంత దూరంపోయి చెన్నులు వెనక వదలకుండా వెంబడిస్తున్న కుక్కపిల్లను చూచి ఏంచేస్తుందో చూద్దామని నిలిచాడు. కుక్కపిల్ల కూడ నిలిచింది. మళ్లా నడుస్తున్నాడు చెన్నులు. అనుకోకుండా నడుస్తోంది. ఇది చూచేసరికి చెన్నులుకి పాపం నవ్వొచ్చింది. ఆ నవ్వుతోటే దానిమీద ఏదో చెప్పరాని మమకారం కూడ ఏర్పడింది. తీసుకపోయి పెంచుదుంటే చాల బావుంటుందనుకున్నాడు. కాని ఇది "ఎవరి కుక్కపిల్లో, వాళ్ళనైనా అంటారేమో!" అని అనుకుంటూ నడుస్తున్నాడు. ఊరుదగ్గర కొచ్చేసిందం ఇంక వుంటే ఓ పల్లాంగుండో చ్చు. వెనక్కి తిరిగి చూచాడు. కుక్కపిల్ల మాత్రం "ఏమైనాసరే, నిన్ను నేను వదలనన్నట్లు" చెన్నులు వైపు చూస్తూ వెనక నడుస్తోంది.

చెన్నులు కుక్కపిల్లని ఎత్తుకున్నాడు. అమాయకపు చిన్న కండ్లతో తన కండ్లల్లోకి చూస్తున్న కుక్కపిల్ల శరీరం దువ్వుతూ ఇంటికి తీసికెళ్ళాడు.

చెన్నులు ఆ కుక్కపిల్లకు "లిల్లీ" అని పేరు పెట్టాడు. సాయంత్రం దాకా దాంతో ఆడుకున్నాడు. తను అన్నం తినేటప్పుడు దానికూడ పెట్టాడు చెన్నులు.

రాత్రిపూట చెన్నులు పడుకునేటప్పుడు ప్రక్కన కూచొని వింటుండేది లిల్లీ!

లిల్లీ, ఆ యింట్లో ఇప్పుడు స్వేచ్ఛగా తిరుగుతోంది. లిల్లీ అంత స్వేచ్ఛగా తిరగడం చెన్నులు అమ్మకు ఇష్టం లేకపోయినా, ఏకైక పుత్రుడైన చెన్నులు కోర్కెను తిరస్కరించలేక లిల్లీని ఏమనేది కాదు. చెన్నులు నాన్నగారు లిల్లీని గురించి అంతగా పట్టించుకొనేవారు కాదు.

చెన్నులు లిల్లీని చూడకుండావుండలేక పోతున్నాడిప్పుడు. బడికి పొయ్యేటప్పుడు చెన్నుల్ని ఊరి పొలిమేరదాక సాగనంపి వస్తుండేది లిల్లీ. సాయంత్రం కాగానే చెన్నులు కోసం నిరీక్షిస్తుండేది. చెన్నులు రాగానే ఆనందంతో తోకాడిస్తూ కాళ్ళు నాకుతూ వుండేది.

రోజులు గడిచాయి. చెన్నులుకు లిల్లీని చూడని ఒక్కొక్క నిముషం ఒక్కొక్క యుగంలా తోస్తోంది.

చెన్నులుకు పరీక్షలైపోయాయి. వేసంగి శలవులు రెండున్నరనెల ఇచ్చారు. ఈ శలవు దినాలు లిల్లీతో హాయిగా గడపొచ్చునుకున్నాడు.

లిల్లీతో కొన్నిదినాలు హాయిగా గడిపాడు చెన్నులు. ఒకనాడు రాజమండ్రినుంచి వాళ్ల మామయ్య పెండ్లికి రమ్మని జాబొచ్చింది.

మామయ్య పెండ్లంటే చెన్నులుకు చాల సంతోషం. నిరుడంతా తను మామయ్యతో కులాసాగా కాలంగడిపాడు. చెన్నులంటే వాళ్ల మామయ్య కెంతో ప్రేమ. తప్పకుండా మామయ్య పెండ్లికి పోవాలనుకున్నాడు. ఎంతో సంతోషించాడు. లిల్లీని తీసుకపోతే ఇంకా హాయిగా వుంటుందనుకున్నాడు. కాని తీసుక పోనివ్వరు. అయినా "అడిగిచూస్తాం అమ్మను" అనుకొని అమ్మ దగ్గరకు వచ్చాడు. "అమ్మా! లిల్లీనికూడ మనతోపాటు పెండ్లికి తీసుకపోదామే!". అమ్మ జవాబుకోసం ఆత్రంగాచూస్తున్నాడు చెన్నులు.

"వ్వెధవా!... మధ్య ఆ వెంకుడుకురా! వెళ్ళిపోతూ పిల్లిని చంకన పెట్టుకు పోయినట్లు" అని గాండ్రించింది.

ఇదే సమాధానం వస్తుందని చెన్నులుకు ముందుగానే తెల్సు. కొంచెం గట్టిగా అన్నాడు.

"అలాగైతే నేత్రాను ఫో! నువ్వే పో"

"రాకపోయావంటే మీ నాన్న గారితో చెప్పి ఛమడాల్ తీయిస్తా!" గట్టిగా అంది.

చెన్నులు ఆలోచన్లో పడ్డాడు. "ఎట్లా పోక తప్పదు. లిల్లీని ఎవరికి అప్పచెప్పపోవాలి? పాలేరు రామన్న కిచ్చి...మళ్ళీ నేను వచ్చే వరకు చూస్తుండమని చెబితే...ఊఁ...ఇదే బావుంది."

కొళ్ళికి పోకలసిన రోజు వచ్చింది. చెన్నులు లిల్లీని తీసుకుని రామన్న చేతుల్లో పెట్టి, "రామన్నా! మళ్ళీ నేను వచ్చిందాకా లిల్లీని కొంచెం జాగ్రత్తగా చూస్తూవుండు ఏదన్నా అల్లరిచేసినా కొట్టకేం..." అని చెపుతుంటే చెన్నులుకళ్ళలో నీళ్లు గిర్రున తిరిగినై.

చెన్నులు మనస్తత్వం రాములుకు తెలుసు. "బాబూ! లిల్లీ సంరక్షణలేదు. మీరు తిరిగి వచ్చిందాకా ఏలోటూ రానివ్వకుండా చూస్తాను. దిగులేం పెట్టుకోకు బాబూ..."

లిల్లీని వదలిపెట్టి వెళ్తున్నందుకు చెన్నులు ఏడ్చాడు. నాన్న గారు మందలించేసరికి చెన్నులు పైకి కనపడనీయకుండా లోపల్నే దుఃఖించసాగాడు.

చెన్నులూ, వాళ్ళ అమ్మా ప్రయాణమయ్యారు. రాజమండ్రి చేరారు. మామయ్యను చూచేసరికి చెన్నులుకు కొంచం సంతోషంకలిగింది. ఆ పెండ్లి హడావుడిలోకూడ చెన్నులుకు లిల్లీ జ్ఞాపకం మొస్తుండేది.

పెండ్లి అయిపోయింది. చెన్నుల్ని, వాళ్ళమ్మను ఇంకొన్ని దినాలుండమని బలవంతంచేశాడు మామయ్య. చెన్నులికి ఇష్టంలేకపోయినా ఎంతో దిన మొక యుగంలా గడిపాడు. చెన్నులుకు శలవు దినాలుకూడ అయిపోవస్తున్నై.

చెన్నులు తిరిగి స్వగ్రామానికి అమ్మతో పాటు ప్రయాణమయ్యాడు.

ఇంట్లో అడుగుపెట్టిందే తడవుగా రామన్న దగ్గరకు పరుగెత్తాడు.

"రామన్నా! లిల్లీ ఎలావుంది! నే రాలేదని దిగులు పెట్టుకొందో! ఏదీ, చూపించవూ..."

చెన్నులు అమాయకపు మాటలకు రామన్న కళ్ళల్లో నీళ్ళు తిరిగినై.

"పింటి రామన్నా! అలా వున్నావ్! లిల్లీ ఏమైందీ!"

"బాబూ! మీరు పెండ్లికి పోయిన తరువాత, అది అన్నంకూడ తిన్లే! ఎంతో బుజ్జగించిచూశాను! పసిమిరా వర్ణంటే వర్ణంది. మీ కోసమే గాబోలు ఏడ్చి, ఏడ్చి, అరచి అరచి చచ్చిపోయింది....."

చెన్నులుకు మతిపోయినట్లయింది. పెద్దగా ఏడ్వసాగాడు.

"నన్ను కుక్కిల్ల చచ్చిందని ఏడుస్తావేరా! లేపేకిటూ! ఒడి, గుడ్డలు కుట్టించుకోవ్రా...లే! లే!" అన్న నాన్నగారి మాటలకు లేచి నుంచున్నాడు ఏడుపును దిగమింగి చెన్నులు.

♦ ♦ ♦

తెల్లవారింది. ఆరోజేబడి. కొత్త కొత్త గుడ్డలు, కొత్త కొత్త పుస్తకాలు, కొత్త తరగతి, కొత్త పాఠాలూ. అంతా కొత్త.

# విశాలాంధ్ర

దీర్ఘ నీర్ఘ వర్షాల
దివ్య తేజో ఫలమ్ము
నలుదెస్సల, మన
తెలుగుజాతి ఎనుమరించిన
మహాంధ్ర రాష్ట్రమిమ్ము.

ముక్క-ముక్క లుగ, మూల
మూలలనీరి ముక్తకంఠాన
వనజాతి మోగించిన
విస్మన విజయశంఖమ్ము, విను
వీధికెగసె – కొనిసమ్ముసజే
మన మహాంధ్ర! విశాలాంధ్ర!

అజంతా ఎల్లోరా
అమరావతీ హంపీ
శిల్పకళా నిలయాలు
తెలుగమ్మకు దివ్య
నీరాజనాలు!

తెలంగాణము సర్కారు
రాయలేలిన సీమలు మన,
హైదరాబాదు, వీరవిక్రమ
సింహపురిని కలిసి ఈ
మహోజ్జ్వల విశాలాంధ్రా
నని యెల్ల తేజరిల్లిన
జాతిగాథల తలచుకొనునోయ్!

ఆంధ్ర తెలంగాణంబు
ఎక్కడున్న నీ భేదభానంబు
తెలుగుభాషకు తెలుగుసంతకు
తెలుగునీటికి తెలుగుపాటకు
నిండుదనములు నూర్ప
తరుణమ్ము నచ్చెనిదిగో!

ఎవ్వరో మూలకొక్కరు
మూలిగినంత మన
మహాంధ్రోదయమ్మాగబోను!
ముక్కోటి సూర్యుల్ల
ప్రచండ తేజము వెలిగితీరు!
అందుకే ఎడతెగని
ఈ పడుసనమ్ము మనకు!
లెమ్ము! తమ్ముడా! లెమ్ము!
విశాలాంధ్ర సేచ్ఛుకొందము!

జి. ఆర్. వేపకొమ్మ

## దిక్కుమాలిన వాళ్లు

ఎవరి పిల్లలోయి
మీరు
ఎవరిపాపలోయి
ఆకలితో అలమటించి
వీధివెంట తిరిగి తిరిగి,
ఎంగిలాకు లేరుకుంటు
వెళిరోయ్ పిల్లగాళ్ల!...

మురికి పట్టిన చింపకళ్ళు
గుండె రుళ్లుమనేటి తిళ్ళు
దారిపక్క బండరాళ్లు
తలగడదిళ్ళాయినాయా!...

ఏ తల్లి మిముసదిలెనో
సడి సందాన నదిలెనిటు;
మిము విడిచి ఏడ్చిపోయె
ఏ దిక్కుమాలిన తల్లియెయో!

—కె. ఎ. రామారావు

శశికళ – మద్రాసు, (చిన్నారిలోకం ఆల్బంనుంచి)

# మీరాజాబు మీరాజవాబు

### బాలసంఘం, భట్టిప్రోలు

మీ సభ్యులు పంపిన ప్రశ్నలన్నీ చేరాయి. వ్రాతపత్రికల్లో బాగున్న కథలన్ని, పాటల్ని వీలు చూసి వేస్తుంటాం. అయితే అవకాశం ఉండాలికదా! ఇరవయ్యో తేదీన మీ రంతా ఇక్కడికి వొస్తున్నామన్నారు కదూ! తప్పకుండా రండి. మీరు కోరినవన్నీ చూపిస్తాను. మీరు తెచ్చే కానుక ఏమిటో ఎలా చెప్పను? బహుశా, మంచి కానుకనే తెస్తున్నారని అనుకొంటున్నాను. మీ కార్యక్రమాల్ని తెలియచేస్తేకాని లోపాన్ని చెప్పడానికి వీల్లేనుమరి! , అదీకాక లోపాలు ఉండడం సహజం. అంత మాత్రానికి జంకకూడదు. కష్టపడి బాలలందర్నీ సమీకరించండి. చక్కని ఆటలు, పాటలు, నాటికలు నేర్చుకోండి. వాటిద్వారా విజ్ఞానవినోదం రెండూ పొందండి. ఉన్నంతలో మంచి పనులుచెయ్యండి. రామారావు, మహాత్మా గాంధీ ప్రసాద్, వెంకటరత్నం, వెంకటసుబ్బారావు మొదలైన తిమ్మళ్ళు రాసిన పుత్తరాలన్నీ చేరాయి.

షేక్ నబీ అహమ్మద్,
పొట్లపాడు.

ఉత్తరమూ, బొమ్మలూ చేరాయి. గ్రామీణ జీవితం గురించి బొమ్మలు వెయ్యడం మాత్రమే కాదు. చేసిన ప్రతిబొమ్మ జీవం ఉట్టిపడుతుండాలి. బొమ్మని చూడగానే 'ఎంతబాగా ఉందీ!' అన్న సంతృప్తి కలగాలి. మీ బొమ్మలు ప్రసురించెయ్యడానికి తగినట్లుగా లేవు. కాని, మీరు ఇలాగే ప్రయత్నిస్తే త్వరలోనే చాల మంచి బొమ్మలు వెయ్యగలరని నాకు ఆశ వుంది. ఆ లక్షణాలు ఈ బొమ్మల్లోనే కన్పిస్తున్నాయి.

పొట్లూరి బేబి, గుడివాడ.

నువు పంపినకథ చూశాను. ముఖ్య విషయం భావ. నువు చదువుకునే పుస్తకాల్లోని భాష వ్రాశావు. ఎందుకలా రాయడం? హాయిగా అన్నకో, తమ్ముడికో నువు కథలు చెబుతుంటావా? ఎలా చెబుతుంటావో అలాంటి మాటల్లోనే రాస్తే ఎంతో బావుంటుంది. "తమ్ముడూ! అనగనగ నాకు దేశంలున రాజు వుండేవు" అంటే బావుంటుందా? కనక ఇకముందు ఏ కథ రాసినా చక్కగా మాట్లాడుకునే భాషలో తీయగా రాస్తే బావుంటుంది. కథలో నీకు తెలిసినవాళ్లని గురించే రాయడం జరుగుతుంది. మనం ఎలుగని ప్రదేశాల్లో నివసించే వాళ్ళని గురించి వ్రాయటంకంటే, మన చుట్టూ వున్న వాళ్ళగురించి తెలిసింది రాయడం నుంచిది. అవే బావుంటాయి కదా.

కె. సీతారామయ్య, కాకుమాను.

బాలసంఘం స్థాపిస్తే ఇంతమంది సభ్యులు ఉండితీరాలనే నియమం లేదు. ఎంత తక్కువమంది ఉన్నా పర్వాలేదు. ఎంత ఎక్కువమంది ఉంటే అంతగా మంచిది. అది సరే గాని, "మా ఊళ్లో ఎక్కువమంది బాలలు లేరు" అని రాశావుకదా! బలే చోద్యంగా ఉందే! ఊరేమిటి? బాలలు లేకపోవడమేమిటి?

ఆసుమళ్ళ బ్రహ్మానందరెడ్డి,
తేలప్రోలు.

మీరంతా 'మాస్టు' నాటిక వేస్తున్నందుకు చాలా సంతోషం. త్వరలోనే నాటికల పుస్తకం వెలువడుతుంది.

ఇక నీ రెండో ప్రశ్న విషయం. నిప్పుని నిప్పుగా, నీళ్ళని నీళ్లుగా చూసినంత వరకు నష్టంలేదు. నిప్పుని నీళ్లనుకుని చెయిజెడితేనూ, నీళ్ళని నిప్పు అని అనుకొని ఊదితేనూ ఫలితం ఎలాంటిదో నీకూ తెలుసుకదా!

ఆవుల రామారావు, ఖమ్మంపెట్టు.

'ప్రధాని నెహ్రూ, ఢిల్లీ' అంటే చాలు. ఉత్తరం వెళ్ళుతుంది నీకు రప్పా రప్పాలని ఉందా? వెరిగుడ్! టిక్కెట్ ఖరీదు చెప్పమన్నావు. ఇంతకీ విమానం మీద వెళతావా? మరదేనిమీద వెళతావో చెప్పందే ఎలా చెప్పను?

### మొవ్వ

29-1-56 న మొవ్వ గ్రామంలో బాలసంఘం స్థాపించ బడింది. అధ్యక్షుడు వై. సుఖదేవ్; కార్యదర్శి మండవ బాబూరావుగార్లు సమావేశం జరిపి కొన్ని తీర్మానాలు చేశారు. ఆటల కార్యక్రమం జరిపారు. సమావేశంలో శ్రీ పి. కోటేశ్వరరావు బాలసంఘ నిర్మాణం గురించి మాట్లాడారు.

### పక్కలగడ్డ

పక్కలగడ్డలో బాలసంఘం ఏర్పాటయింది. డి. బాలకోటయ్య అధ్యక్షుడు; పాతూరి శ్రీనివాసరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నాటికలు ప్రదర్శించడానికి, ఆటలుపోటీలు నిర్వహించడానికి తీర్మానించుకున్నారు.

### కోమట్లపేట

అభ్యుదయ బాలసంఘం ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవాలు చక్కగా జరిగాయి. సాయంత్రం ఆటలపోటీలు రాత్రిపూట నృత్యప్రదర్శన పోటీలు, వక్తృత్వ పోటీలు జరిగాయి. గ్రామ పాఠశాలలో సాధ్యాయులు, పంచాయతీబోర్డు అధ్యక్షులు, ఇతరయువజన సంస్థల వారుకూడా ఈ సభల్లో పాల్గొని బాలల అభివృద్ధికి తోడ్పడ్డారు. పోటీల్లో గెలుపొందిన కుమారి వనజాక్షి పాఠశాల, కుమారి రమణమ్మ, తునివాడ గాంధీకి బహుమతులు ఇచ్చారు. తర్వాత మిఠాయి పంచిపెట్టబడింది.

### విశాఖపట్నం

బాలానందసభ్యులు 26 న చక్కని వేషాలు వేశారు. ఊరేగింపు జరిపి, జెండావందనం చేశారు. శ్రీమతి రమాదేవి భానోజీరావుగారు జెండాను ఎగురవేశారు. సాయంత్రం టౌన్ హాలులో జరిగిన సభలో 'పుప్పొడి బొమ్మ పూర్ణమ్మ' మున్నగు నాటికలు ప్రదర్శించారు. ఛైర్మన్ గారు పిల్లలను ఆశీర్వదించారు. చిన్నకోట మహాలక్ష్మికి, వడ్డాది సుగుణకు చక్కగా నటించినందుకు బహుమతులిచ్చారు.

## కిరణాలు

(గత సంచికా తరువాయి)

పడింది. ఎరుపు కాంతికి దిగువగా, ఊదా కాంతికి ఎగువగా అదృశ్య కిరణాలున్నాయనీ, వాటినికూడ కాంతి అనే జనం చేయాలనీ శాస్త్రజ్ఞులు ఆమోదించారు. కాని ఇప్పటి విద్యుదయస్కాంత తరంగాలలో అనేక వందల మీటర్ల నిడివిగల రేడియో తరంగాలుకూడా ఉన్నాయి. కొన్ని మిల్లీమైక్రోన్ల నడివిగల తరంగాలను కాంతి అనటానికి వీలుకు ఎంత అధికారం ఉందో ఈ వందలాది మీటర్ల నిడివిగల రేడియో తరంగాలనుకూడా "కాంతి"కింద జమచేయటానికి అంత అవకాశం ఉందన్నమాట!

అంతేగాక కాంతిప్రసారం తరంగాలద్వారా సాగుతున్నదన్న విషయంకూడా నిర్ధారణ అయినట్టు కనపడింది. కాని ఇంతలోనే "తరంగాల" సిద్ధాంతానికి ఇంకోవైపునుంచి పెద్దదెబ్బ తగిలింది.

(ఇంకా ఉంది)

మద్య నిషేధంవల్ల వచ్చే లోటును కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయుగలిగితే బీహార్‌లో మద్యనిషేధం ప్రవేశపెడతామని ఆ రాష్ట్ర ప్రభుత్వప్లానింగ్ కమిషన్‌కి తెలియ పరచింది.

## టైం చెప్పండి!

"మాకు గడియారాలున్నాయి. మూడు గడియారాలూ ఒకేసారి గంటలు కొట్టాయి. కాని ఒకదాని కొకటి తేడావుంది. మొదటి గడియారానికి రెండో గడియారానికి అర గంట తేడావుంది. మొదటి దానికీ మూడో గడియారానికీ గంట తేడా వుంది. అయితే ఏ గడియారంలో టైం ఎంతయి వుంటుందో చెప్పండి"

కూర్పు: డి. వి. కనకరాజు.

(జవాబు ఆఖరి కాలంలో)

## చేరండి!

చిన్నారి లోకాన
చేరగా రండి
సందేహమే మాని
సరగునా రండి?
అమృతము చిందేటి
ఆంధ్రబాలా నీవు
సంఘాల్ని స్థాపించి
సాధించు బలగము,
సంఘబలమే మనకు
సరియైన బాట!
సంఘబలమున కేది
దీటు రాదోయి
ఆంధ్రదేశానికే
ఆదర్శ మౌనోయి.
అన్నయ్యలూ మరి
చెల్లాయి లందరూ
బాల సంఘాలలో
బాగుగా చేరాలి
భారతదేశములోన
మన తెలుగుతల్లి గనే
మార్గాన్ని చూపాలి
జయకీర్తి పొందాలి.

— బంగారు జయప్రకాశ్,
బొమ్మ సముద్రం.

### బిత్రగుంట

బిత్రగుంటబాలలు 'బాలజ్యోతి' అనే వారపత్రికను ఫిబ్రవరి మొదటి వారంలో తీసుకరావడానికి కృషి చేస్తున్నారు.

# గ్రంథసమీక్ష

## తల్లి - బిడ్డ

రచన:
శ్రీమతి దర్శి సుభద్రమ్మ
ప్రచురణ:
ఆదర్శ గ్రంథ మండలి,
విజయవాడ.
142 పేజీలు: వెల: 1-8-0

శిశువుల మానసిక ప్రవృత్తుల్ని శాస్త్రీయ దృష్టితో పరిశీలించి, వారి మనోవికాసానికి క్రమబద్ధమైన కృషి సల్పినవారు ఆంధ్ర దేశంలో అరుదుగాఉన్నారు. అట్టివారిలో శ్రీమతి దర్శి సుభద్రమ్మ గారొకరు.

వీరు చాల కాలం మద్రాసులో దివ్యజ్ఞాన సమాజానికి అనుబంధ సంస్థగా నెలకొల్పబడిన బాలభారతీ శిక్షణాలయంలో అధ్యాపకురాలుగా పనిచేసి, మాంటెసోరీ సిద్ధాంతాల ప్రకారం పిల్లలకు విద్యగరపడంలో అనుభవం సంపాదించారు.

సుభద్రమ్మగారు యీ చిన్న పుస్తకంలో, మూడు సంవత్సరాల లోపు వయస్సుగల బిడ్డల మానసిక జీవితాన్ని, పరిసరాల ప్రభావాన్ని చిత్రించడంలో కుశాగ్రబుద్ధిని ప్రదర్శించారు. బిడ్డ మాటలద్వారా వ్యక్తం చేయలేని భావాలను చేష్టల ద్వారా ఎలా ప్రకటిస్తుందో సోదాహరణంగా తెలియజేశారు.

ఈ పుస్తకంలో తల్లి తండ్రులు తెలుసుకోవలసిన అంశాలెన్నో ఉన్నాయి. తమ బిడ్డలకు మంచి అలవాట్లు నేర్పి, వారి మానసికశక్తుల్ని అభివృద్ధిపరచడానికే వారందరూ దీన్ని చదవడంవల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది.

— స. నా.

## స్వీకారం

### ప్రజలు - ప్రభుత్వము

రచన:
కౌంట్ లియో టాల్‌స్టాయ్
అనువాదం:
శ్రీ జానపాటి సత్యనారాయణ
వెల: 1-4-0
ప్రతులకు: దేశోద్ధారక గ్రంథమాల, హైద్రాబాద్.

* * *

### వెన్నెల కుప్పలు (కావ్యం)

రచన:
శ్రీ విద్వాన్ ఘాళిపాళ
వెంకటసుబ్రహ్మణ్యం బి. ఎ.,
వెల: రు. 0-8-0
ప్రతులకు: రచయిత పేరిట, చిలకలూరిపేట - గుంటూరుజిల్లా అని వ్రాయాలి.

* * *

### యోగాసనములు

రచన:
శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులు
వెల: రు 1—0—0
ప్రతులకు: యోగాశ్రమము, ఋషికుండసాగరతీరము, వాల్తేరు.

### సైనిక సమాచార్

(రిపబ్లిక్ దిన సంచిక)
ప్రతులకు, సైనిక సమాచార్, రూమ్ నెం. 205, కాశ్మీర్ హౌస్, న్యూఢిల్లీ - 2.

♦ ♦ ♦

### సంధ్య

రచయిత: శ్రీ డి. మనోహరరావు
వెల: అర్ధరూపాయి
ప్రతులకు. రచయితపేరిట నంద్యాల, కర్నూలుజిల్లా అని వ్రాయాలి.

★

### అభాగ్యులా (నాటకం)

రచయిత: శ్రీ పట్నాయక్
వెల: 1-4-0
ప్రతులకు:
లక్ష్మీ పబ్లికేషన్స్, అనకాపల్లి

## అభ్యుదయ

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘంవారి ప్రచురణ; మున్నగు, జోమంతి సంచిక. 1/4 క్రౌన్ సైజులో నూరుపేజీలు. వెల రూపాయి.

నిరుడు మహాసభలు జరిగాక ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘంవారు వెలువరించిన తొలిసంచిక ఇది. ఈ సంచికలో శ్రీయుతులు మా గోఖలే, కొడవటిగంటి, పిచ్చేశ్వరరావుగార్లు రచించిన కథలు ఉన్నాయి. శ్రీ కమలం నారాయణరెడ్డి, శ్రీ సుంకిరగార్ల నాటికలున్నాయి. శ్రీ పురపండా, బాలగంగాధర తిలక్, ఏల్వారి, రెంటాల, సోమసుందర్, రాంపా, గంగిశేని, కే. ఎ. ధనకుధరం, మయోవస్కీ మున్నగు ప్రముఖులు రచించిన కవితలు ఇందులో ఉన్నాయి.

'వచన పద్యాల'ను గురించి శ్రీ బూదిరాజురాధాకృష్ణగారివ్యాసమూ, భాషా సమస్యపై డాక్టర్ నారాయణరావుగారి వ్యాసం, వామక పదాలను గురించి పండిత అ. వరసింహశర్మగారి వ్యాసమూ, ఆధునికాంధ్ర సాహిత్యంలో 'ఆత్మభిమానం' ఎలా పెల్లుబికిందో వివరిస్తూ శ్రీ కే. వి. రమణరెడ్డిగారి వ్యాసమూ, 'నా అభిమాన కవి శ్రీ శ్రీ' అను శీర్షికను తెన్నేటి పూర్ణచంద్రరావుగారి వ్యాసమూ, ఆంధ్ర సంస్కృతీ ప్రాభవం గురించి శ్రీ ఏటుకూరు బలరామమూర్తిగారి వ్యాసమూ ఉన్నాయి.

ఇవిగాక మరికొన్ని రచనలుకూడా ఉన్నాయి. పాలపుంత, పుస్తక పరిచయం మున్నగు శీర్షికలు కూడా ఉన్నాయి. శ్రీ మా. గోఖలే, పైడిరాజు, శంకర్, సంజీవిగార్ల చిత్రాలు ఉన్నాయి.

ఆంధ్ర అభ్యుదయ రచయితల కృషి, వారి విశిష్ట దృక్పథాన్ని ఈ సంచిక రుజువు చేస్తున్నది. ఇటీవల కొందరికి తమకంటికి ఏ మూలో ఏ నలుసో కనిపించినప్పటికీ, అదంతా అభ్యుదయ రచయితలు చేసిన పాపమేనంటూ వెక్కిరించడం సరదా అయింది. కొన్ని పత్రికలు, విమర్శకులూ కూడా ఈ పుంత తొక్కడం శోచనీయం. అలాంటివారందరికీ ఈ సంచిక సరైన దృక్పథాన్ని ఈయగలదని ఆశిస్తున్నాం. ఈ సంచికలో ప్రకటింపబడిన వ్యాసాలు, విమర్శనలూ అన్నీ అభ్యుదయ రచయితల సమ్యక్ దృష్టిని తెలియచేస్తున్నాయి.

బాలారిష్టాలను గడిచి, ఈ సాహిత్య సంచిక ముమ్మందు మరింత వేగంగా రాగలదని ఆశిస్తున్నాను.

—"రమణ"

### జవాబు

| | |
|---|---|
| మొదటి గడియారంలో | 12-30 |
| రెండో గడియారంలో | 1- 0 |
| మూడో గడియారంలో | 1-30 |

## ఇంకెన్నాళ్లీ మౌఢ్యం?



కొలుపు: చిత్రకారుడు వెల్లటూరి పూర్ణానందశర్మ.